నగర పంచాయతి కార్యాలయము దుబ్బాక,

జిల్లా సిద్దిపేట

అంశం నెం. ఫైల్ నెం. ఎ/196/2018 తేది: -6-2018

# కౌన్సిల్ ప్రస్తావన

విషయము: ఆస్తి పన్ను- కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటిలలో ఆస్తి విధింపు - పన్నురేటు నిర్ణయించుట గురించి.

&&&

కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటిలలో ఆస్తిపన్ను విధింపు గురించి జారీ చేయబడిన ఆర్.ఒ.సి. నెం. 2567/ఎం/సి.డి.ఎం.ఎ/2017, తేది. 9.5.2018నాటి పురపాలక శాఖ కమిషనరు మరియు డైరక్టర్ వారి సర్క్యులరు చదవడమైనది. దుబ్బాక నగర పంచాయతి 31.01.2013 తేది నుంచి ఏర్పాటు చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటిల చట్టంలోని సెక్షన్ 81 ప్రకారము ప్రతి మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణము ద్వారా ఆస్తిపన్ను విధించవలయును.

ఆస్తి పన్ను విధించుటకు నిర్ణయము తీసుకొను తీర్మాణములో ఆస్తిపన్ను రేటు ఏ తేదినుంచి పన్ను విధించనున్నది. నిర్ణయించవలయును.

2. పై విధముగా తీర్మాణము చేయుటకు ముందు సదరు చట్టములోని సెక్షన్ 82 (2) లో కౌన్సిలు అనుసరించవలసిన విధానము నిర్దేశించబడినది. కౌన్సిలు వారు భవనములు మరియు భూముల మీద ఆస్తిపన్ను విధించుటకు మరియు వాటి సంవత్సరపు అద్దె విలువ మీద ఎంత శాతము ఆస్తి పన్ను విధించుటకు సంకల్పించినారో దిగువ విధముగా ప్రతిపాదించనైనది.

| ఆస్తి పన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్తిపన్ను విధించుటకు | |
|---|---|---|
| | నివాస భవనములు | నివసితర భవనములు |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 12% | 20% |
| నీటి పన్ను | 4% | 4% |
| డ్రైనేజింగ్ పన్ను | 3% | 3% |
| స్కావెజింగు పన్ను | 2% | 3% |
| లైటింగ్ పన్ను | 2% | 3% |
| మొత్తము | 23% | 33% |

3. వ్యవసాయ పనులకు ఉపయోగించిన మరియు భవనములకు చుట్టు పక్కల లేని భూముల మీద (ఖాళీ స్థలములు) వాటి మూల ధనములో దిగువ తెలిపిన శాతము ఆస్తిపన్ను విధించుటకు ప్రతిపాదించవలయును.

| ఆస్తిపన్ను స్వభావము | మూలధనము విలువలో విధించబడు ఆస్తిపన్ను శాతము |
|---|---|
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.25% |
| నీటి పన్ను | 0.10% |
| డ్రైనేజింగ్ పన్ను | 0.05% |
| స్కావెంజింగు పన్ను | 0.05% |
| లైటింగ్ పన్ను | 0.05% |
| మొత్తము | 0.50% |

పైన తెలిపిన ఆస్తి పన్నులు 1.10.2018 తేది నుంచి విధించుటకు ప్రతిపాదించనైనది (నోటు: ఒక రూపాయి ఆస్తిపన్నుకు 8 పైసలు గ్రంధాలయ సెస్సు వసూలు చేయవలయును)

4. 01.10.2018 వ తేది నుంచి ఆస్తిపన్ను పైన తెలిపిన రెట్ల ప్రకారము విధించు కౌన్సిల్ వారి ప్రతిపాదనను ఒక నోటీసు ద్వారా వార్తా పత్రికలో ప్రచురించబడిన ఒక నెల రోజుల లోపు ప్రజల నుంచి అభ్యంతరములు కౌన్సిల్ వారి పరిశీలన కొరకు కోరవలసియున్నది.

5 ఈ విషయము ఆమోదము గురించి కౌన్సిల్ వారిముందు ప్రవేశపెట్టనైనది.

కమిషనర్
నగర పంచాయతి దుబ్బాక

ప్రత్యేక అధికారి
నగర పంచాయతి దుబ్బాక